


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం సెప్టెంబర్ 19 2025 | సంపుటి :0 | సంచిక :331 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం



- సోషల్ మీడియా నిషేధం, అవినీతి వ్యతిరేక ఆందోళనలతో అస్థిరంగా ఉన్న నేపాల్‌లో పరిస్థితులు ప్రస్తుతం కుదుటపడ్డాయి.
- ఆ దేశంలో శాంతి నెలకొల్పేందుకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు.
- నేపాల్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు.



## సుశీలా కార్కీకి మోదీ హామీ

సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టుడికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు.

పేజి 2లో ▶



## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ
# 7754 ప్రత్యేక బస్సులు

హైదరాబాద్: బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ చర్యలు చేపట్టింది. ఈ నెల 20 నుంచి అక్టోబరు 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 7754 ప్రత్యేక సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. పండక్కి సొంతూళ్లు వెళ్లినవారు తిరుగుపయనమయ్యేందుకు వీలుగా అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపేందుకు సిద్ధమవుతోంది.

పేజి 2లో ▶

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకే భారత రాష్ట్ర సమితి విమర్శలు: మంత్రి సీతక్క



2లో ▶



## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

### తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

పేజి 2లో ▶

## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

- పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ



తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

పేజి 2లో ▶

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిసూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు.
ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## రాగల మూడురోజులు భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



2లో

## కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

- రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం
- సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి




2లో

## అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని ప్రభుత్వం

ఇటీవలి ప్రమాదాలపై కెటిఆర్ ఆగ్రహం



2లో



# ప్రజల హక్కులు గౌరవిస్తేనే సుస్థిరత

ఇటీవల కాలంలో మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాలలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా నేపాల్‌లో ప్రజల తీవ్ర ఆందోళనల మధ్య ఆ దేశ ప్రధానమంత్రి రాజీనామా చేయవలసి వచ్చింది. దానికంటే ముందు బంగ్లాదేశ్‌లో కూడా అలాంటి ఆందోళనల మధ్య ఆ దేశ ప్రధాని రాజీనామా చేసి, భారతదేశంలో తలదాచుకోవాల్సి వచ్చింది. కొన్ని సందర్భాలలో ఆందోళనలు అరాచకరూపం కూడా తీసుకున్నాయి. ఈ ఆందోళనల వెనక ఉన్న ప్రధానమైన కారణం ఆ దేశ ప్రజల సమస్యలు పెరగడం, వాటిని పరిష్కారం చేయకపోగా, ఆయా పాలకులు ప్రజల అసంతృప్తిని అణచివేయడానికి చేసే ప్రయత్నాలే ప్రధానంగా కనపడతాయి. నేపాల్‌లో వాస్తవంగా గత దశాబ్దంన్నర కాలంలో చాలా చ్కెతన్యవంతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం వైపుగా ఆ దేశం అడుగులు వేసింది. సాయుధ పోరాట మార్గాన్ని వదిలి మావోయిస్టు పార్టీ కూడా ప్రధాన జీవన స్రవంతిలో కలిసి ఎన్నికలలో భాగస్వాములు కావడం వంటి అనేక పరిణామాలు ఆ దేశంలో చోటుచేసుకున్నాయి. అయితే వరుసగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమయ్యాయి. దీనికి తోడు ప్రజల అసంతృప్తిని అణచివేయడానికి తీవ్ర నిర్బంధ చర్యలకు కూడా పాల్పడ్డాయి. చివరకు సోషల్ మీడియా మీద కూడా నిషేధం విధించడంతో ప్రజల అసంతృప్తి కట్టలు తెంచుకుంది. అప్పటిదాకా ఓర్పుతో ఉన్న ప్రజానీకం ఒక్కసారిగా రోడ్లమీదకు వచ్చి తిరగబడింది. అది హింసా రూపం కూడా తీసుకుంది. దాదాపు ఇలాంటి పరిణామాలే బంగ్లాదేశ్‌లో కూడా గత సంవత్సరం చోటుచేసుకున్నాయి.

ఈ సందర్భంగా మన దేశంలోని పాలకులు ఈ పరిణామాల నుంచి నేర్చుకోవలసిన విలువైన పాఠాలు ఉన్నాయి. నేడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనతో దేశ ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక అసమానతలు, పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం, గిట్టుబాటు ధర, మహిళలపై అత్యాచారాలు, పరస్పర అపనమ్మకాలు వంటివి ఈ రోజు దేశంలో నిత్యకృత్యమయ్యాయి. ఇవన్నీ పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితాలే. వివిధ తరగతుల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని అణచివేయడానికి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తోంది. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను సుదీర్ఘకాలం పాటు విచారణ చేపట్టకుండా జైల్లో నిర్బంధించిన ఉదంతాలు ఉన్నాయి. ఇవన్నీ దేనికి సంకేతాలుగా నిలుస్తున్నాయి అన్నది పరిశీలిస్తే నేడు దేశంలో నెలకొన్న వాతావరణం అవగతమవుతుంది. ఇన్ని తీవ్ర సమస్యలు ఉన్నా మన దేశంలో పొరుగు దేశాలలో లాగా ఆందోళనలు ఎందుకు జరగడం లేదు అన్న సందేహం సహజంగానే కలుగుతుంది. దీనికి ప్రధాన కారణం ప్రజలలో అసంతృప్తి లేకపోవడం మాత్రం కాదు. దీనికి భిన్నంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ తాజాగా పేర్కొన్నట్లు మన రాజ్యాంగం విశిష్టతే దీనికి ప్రధాన కారణం. భారతదేశ రాజ్యాంగంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు, ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య హక్కులు వంటివి అనేకం ఉన్నాయి. అలాగే అత్యంత విలువైన ఓటు హక్కును కూడా మన రాజ్యాంగం కల్పించింది. వీటి ద్వారా ప్రజలు తమ అసంతృప్తిని ఎన్నికల సందర్భాలలో తమకు నచ్చని ప్రభుత్వాలను మార్చేసే రూపంలో వ్యక్తం చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇప్పటి వరకూ ఈ హక్కులు ఎంతో కొంత మేరకు కొనసాగడం వల్లనే మన దేశంలో అటువంటి అరాచకాలు, ఆందోళనలు జరగలేదు. కానీ పరిస్థితి ఎల్లకాలం ఇలాగే ఉంటుందని అనుకోలేమని కొన్ని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలలోని పాలక పార్టీలు.. ప్రజల అసంతృప్తిని అణచి వేయడానికి తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయి. కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా సెక్షన్ 144, సెక్షన్ 30 వంటివి నిరవధికంగా కొనసాగిస్తున్నాయి. సభలకు, ప్రదర్శనలకు, నిరసనలకు సైతం అనుమతులు నిరాకరిస్తున్నారు. ప్రజలు తమ అసంతృప్తిని వెలిబుచ్చే గొప్ప ప్రజాస్వామ్య అవకాశం మన దేశంలో ఎన్నికల వ్యవస్థ కల్పించింది. దీన్ని కూడా పూర్తిగా నిలిపివేయడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతోంది. ఎన్నికల కమిషన్ నియామక ప్రక్రియనే పూర్తిగా మార్చేసి, తమకు అనుకూలమైన వారిని నియమించుకొని, స్వతంత్రంగా ఉండవలసిన ఆ కమిషన్‌ను తన గుప్పెట్లో పెట్టుకుంది. అయినా గెలుస్తామనే నమ్మకం లేక ఓటర్లను డబ్బు, మతం, కులం పేరుతో తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇంకా గెలుపుపై నమ్మకం కుదరకపోవడంతో తమకు రావనుకునే ఓట్లను తొలగించే పనికి కూడా పూనుకుంది. బిహార్ రాష్ట్రంలో తాజాగా జరుగుతున్న ఎన్నికల సవరణ ఇందులో భాగమే. కొత్త ఓటర్లను చేర్చడం, పాత ఓటర్లను తొలగించడం వంటి చర్యల ద్వారా ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేలా ఎలా వ్యవహరించారో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ పార్లమెంటు స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గ ఉదాహరణ ఇటీవలే వెలుగులోకి వచ్చింది. ఇలాంటివి దేశంలో చాలా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై స్పందించి, జరిగిన తప్పులను ఆమోదించి, సరిచేయవలసిన ఎన్నికల కమిషన్, ఆ పని చేయకపోగా తిరిగి ప్రశ్నించిన వారిపై ఎదురు దాడికి దిగడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి.

ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని బలవంతంగా అణచివేయడం ఎల్లకాలమూ సాధ్యం కాదని మనకు పొరుగు దేశాల అనుభవాలు తేటతెల్లం చేస్తున్నాయి. అందువల్ల నేడు మన దేశ పాలకుల వద్ద రెండే రెండు మార్గాలు ఉన్నాయి. ప్రజానుకూల విధానాలను అవలంబించడంతో పాటు, ప్రజలు తమ అసంతృప్తిని వెలిబుచ్చే అన్ని ప్రజాస్వామ్య హక్కులను గౌరవించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం. కానీ విచిత్రంగా మన పాలకులు ఆ రెండూ చేయడం లేదు. ఇంకా విచిత్రంగా ఇటీవల కొంతమంది కొన్ని వింత వాదనలు చేస్తున్నారు. అవేమిటంటే దేశంలోని ప్రజలకు%- % ముఖ్యంగా యువతకు భూత దయ, యోగా, ధ్యానం వంటివి అలవాటు చేస్తే వారి జీవితం ఆనందదాయకమై, మన దేశం సుభిక్షంగా ఉంటుందని. తద్వారా సమాజంలో జరుగుతున్న పరిణామాలు గురించి పట్టించుకోకుండా, వారు ఎటువంటి ఆందోళనలు చేయకుండా ప్రశాంత జీవనం గడుపుతారని సెలవిస్తున్నారు. అందుకేనేమో మోదీ ప్రభుత్వం పాఠ్యాంశాలలో ఇలాంటివి చేర్చింది. ఇంతకంటే విడ్డూరం మరొకటి ఉండదు. సమాజాన్ని సరైన మార్గంలో నడిపే బాధ్యత వహించవలసిన పాలకులు ఆ పని చేయకుండా, ఒక పక్క ప్రజలపై పెను భారాలు వేస్తూ, మరో పక్క ఆ ప్రజలు ఏమీ మాట్లాడకుండా యోగా, ధ్యానం వంటివి చేసుకుంటూ, నోరు మూసుకొని ఉండాలని ఉద్బోధిస్తోంది! దీని వెనుక దాగి ఉన్న ప్రభుత్వ ఉద్దేశ్యాలను కూడా ప్రజలు గమనించాలి. మన పొరుగు దేశాలలో జరుగుతున్న పరిణామాల వంటివి మనదేశంలో జరగకుండా ఉండడం... ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను, భారత రాజ్యాంగ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకోవడం ద్వారానే సాధ్యం. అప్పుడు మాత్రమే భారత్ ఒక గౌరవప్రదమైన సమాజంగా రూపుదిద్దుకోగలదు.

## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి? ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో ప్రధానంగా ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రకు కూడా ప్రత్యేక సర్వీసులు నడపనుంది. పండగ స్పెషల్ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు వసూలు చేయనున్నారు.

గతేడాది కంటే అదనంగా 617 బస్సులు: సజ్జనార్

“బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సిద్ధంగా ఉంది. గతేడాది కంటే అదనంగా 617 బస్సులను ఏర్పాటు చేస్తున్నాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. రద్దీ ప్రాంతాల వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ..ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం” అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ http://tgsrtcbus.in లో చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది: అమిత్ షా

ఓట్ల చోరీ అంటూ ‘ఇండియా’ కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర



మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు.

“బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ ‘ఓటర్ అధికార్ యాత్ర’ ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. ‘ఇండియా’ కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా ‘ఓట్ల చోరీ’ అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా” అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు.

బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి

సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడించారు.

సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

మొదటి పేజీ తరువాయి

విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

## అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని అమానవీయ సర్కార్ ఇది అని కేటీఆర్ విమర్శించారు. అది ఎస్ఎల్‌బీసీ సొరంగం అయినా, సిగాచీ పరిశ్రమ అయినా, హైదరాబాద్ వరదలయినా, ప్రతి చోటా అదే నేరపూరిత నిర్లక్ష్యం, అదే చేతగానితనం అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరదనీటి నాలాల్లో ముగ్గురు గల్లంతై నాలుగు రోజులు దాటినా కాంగ్రెస్ సర్కార్ చేష్టలుడిగి చూస్తుందని మండిపడ్డారు. ప్రాణాలు ఎలాగూ కాపాడలేరు.. దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే కనీసం పార్థివదేహాలు అయినా వెలికితీయలేని అసమర్థ ప్రభుత్వం ఇది! అభాగ్యుల కన్నీళ్ళు తుడవలేని అమానవీయ సర్కారు ఇది! అని కేటీఆర్ విమర్శించారు.

## కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ. 2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

## రాగల మూడురోజులు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు- సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకే భారత రాష్ట్ర సమితి విమర్శలు: మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

వైరా: ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

“రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ విమర్శలు చేస్తోంది. యూరియాను సరఫరా చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం. రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆ పార్టీ విమర్శలు చేస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసింది. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయిస్తాం. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం.

## భారతీయ జనతా పార్టీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు.



**కరపత్రం ప్రతినిధి మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద వీధులు శుభ్రం చేసి చెత్తాచెదారని తొలగించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో విష జ్వరాలు ప్రబలుతున్న అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వీధులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న మైన శ్రీనివాస్, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, సీనియర్ నాయకులు వెలుముల సిద్ధిరాములు, బీజేవైఎం నాయకులు ప్రశాంత్ గౌడ్, బాసం అనిల్, దయానంద రెడ్డి, సందీప్, భరత్ పాల్గొన్నారు

## బోయిన్ పల్లి మండలంలో ప్రపంచ వెదురు దినోత్సవం

- వెదురు మొక్కల పెంపకానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించండి
- తహసిల్దార్, ఎంపీడీవో కు మేదరుల వినతి







**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలో గురువారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మేదరులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో వెదురు ఉత్పత్తులకు సంబంధించిన వస్తువులను ప్రదర్శించి, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీగా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి వెదురు మొక్కల పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని అదేవిధంగా కులదైవమైన కేతేశ్వర కంకాలమ్మ గుడికి ఐదు గుంటల స్థలాన్ని ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గుల్ల రాజయ్య, అధ్యక్షులు గుల్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గుల్ల శ్రీనివాస్,కోశాధికారి వేముల నరేష్, ప్రచార కార్యదర్శి గుల్ల కనుకయ్య సభ్యులు వేముల దేవయ్య,పోతు రాజేశం,గుల్ల మల్లయ్య, రేశం నర్సయ్య పాల్గొన్నారు.

## పాత్రికేయులపై విధించిన నిషేధాన్ని ఖండించిన వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొమురం భీం జిల్లా శాఖ .



**కరపత్రం ప్రతినిధి కాగజ్నగర్, సెప్టెంబర్ 18:**
కాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలోకి విలేకరులు రావద్దని ప్రజాస్వామ్యంలో నాలుగవ పిల్లర్ అయినటువంటి జర్నలిస్టులపై నిషేధం విధించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన పాత్రికేయులు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులకు ఏ సమస్య వచ్చినా యూనియన్లకు అతీతంగా సంఘటితంగా పోరాడాలని అందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షులు వడ్నాల వెంకన్న, కార్యదర్శి వంగరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఫయాజ్ , జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్ ,జాయింట్ సెక్రటరీ తాజ్, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామంలో ప్లాడ్ లైట్లు

- బిగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట సెప్టెంబర్ 18**
కరీంనగర్ జిల్లా మండలం ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో ప్రకృతి వనం దగ్గర ఫ్లడ్ లైట్స్ బిగించడం జరిగింది ఈ ఫ్లడ్ లైట్లు రావడానికి సహకరించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు రాచపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఇట్లు రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మూడెత్తుల మల్లేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





- హాజరైన పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని సుమిత్ర శ్రీ ఒకేషనల్ కాలేజ్ యాజమాన్యం గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెషష్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు హాజరై, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, సమాజంలో మంచి వైపు ప్రయాణించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ మడ్డి స్వప్న, ప్రిన్సిపాల్ శేఖర్ పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# మోడీ ప్రభుత్వ సారధ్యమే దేశానికి శ్రీరామరక్ష...

- భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే సంకల్పం, లక్ష్యంతో మోడీ సర్కార్ పనిచేస్తుంది...
- బిజెపి నేతలు బొంతల కళ్యాణ్ చంద్ర , కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎర్రోజు లక్ష్మణ్...





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18**
భారతదేశానికి మోడీ ప్రభుత్వ సారాధ్యమే శ్రీరామ రక్ష లాంటిదని బిజెపి జిల్లాఅధికార ప్రతినిధి , సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర , బిజెపి తిమ్మాపూర్ మండలసేవ పక్వాడ అభియాన్ తిమ్మాపూర్ మండల కన్వీనర్ , కో కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ , ఎర్రోజు లక్ష్మణ్ అన్నారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర, కొయ్యడ శ్రీనివాస్ , ఎర్రోజు లక్ష్మణ్ లు మాట్లాడుతూ సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇక్కడి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం 2014 లోఅధికారంలోకి వచ్చిన తర్వాత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఇట్టి స్వచ్ఛభారత్ ముఖ్య ఉద్దేశం మన చుట్టూ ఉన్న పరిసరాలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పం లక్ష్యంతో పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. మోదీ ప్రభుత్వ సాహసోపిత, చారిత్రక నిర్ణయాలతో భారతదేశ దిశా దశ మారిందని , నేడు దేశం అన్ని రంగాలలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. భారతదేశ నేడు బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిందని, ఇది మోదీ నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడు సార్లు మోడీ కి ప్రధానిగా అవకాశం కల్పించారని తెలిపారు. బిజెపి జనం గుండెల్లో ఉందని, ఆ స్థానాన్ని ఎవరు తుడిచి పెట్టలేరన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్ ,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ తాబేలును కుక్కల నుండి రక్షించి జూపార్కుకు అప్పగింత



**కరపత్రం ప్రతినిధి-హన్మకొండ:**
మూగ అటవీ జీవులపై భూతదయ కలిగి ఉండతమంటే ఇదేమరి. నిన్న అనగా మంగళవారం ఉదయం హన్మకొండలోని సుబేదారిలో మంగళవారం ఉదయం వీధికుక్కల బారినపడి కొరుకబడుతున్న ముదురు ఆకుపచ్చ తాబేలును హన్మకొండ నివాసి అయిన సిరాజ్ వాటర్ పూరిఫయర్, ప్రొప్రైటర్, ఇట్టబోయిన రాజు ఉదయపు నడకలో ఆ వైపు వెళు తుండగా చూసి కుక్కల బారినుండి నుండి ఆ టర్టల్ ను రక్షించి అటవీ జీవరసులపైన ఉన్న తమ ప్రేమను బాధ్యతను నిరూపించుకున్నారు. వెంటనే ఇట్టిసమాచారాన్ని పర్యావరవేత్త, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ జాయింట్ సెక్రటరీ పిట్టల రవిబాబు కు ఫోన్ ద్వారా తెలియచేసారు. వెంటనే స్పందించిన రవిబాబు దానిని ఒక టబ్బులో పెట్టి సగం వరకు నీటిని పోసి అందులో ఆ తాబేలును ఉంచమని, దానిని హన్మకొండ హంటర్ రోడ్డులో గల కాకతీయ జూ పార్కులో అప్పచెప్పాల్సివుంటుందని నేను వస్తున్నానని చెప్పినారు.

ఆ వెంటనే రవిబాబు హన్మకొండకు వచ్చి ఆ తాబేలును పరిశీలించగా అది ఆరోగ్యంగా ఉన్న ఒక “ఇండియన్ ఫ్లాప్ శేల్ టర్టల్ (లిస్సేమిస్ పంక్టటా) గా గుర్తించారు. భారతీయ ఫ్లాప్‌షెల్ తాబేలు (లిస్సేమిస్ పంక్టటా) ని భారత వన్యప్రాణి రక్షణ చట్టం, 1972 ప్రకారం షెడ్యూల్-%×% లో ఉంచారు. దీని ద్వారా అత్యధిక రక్షణ కల్పిస్తారని, చట్టపరంగా దీనిని వేటాడటం నేరమని మరియు ఇతర కఠిన నిబంధనలు విధించారని తెలియచేసారు. భారతీయ ఫ్లాప్‌షెల్ తాబేలు (లిస్సేమిస్ పంక్టటా) దక్షిణాసియాలో కనిపించే మంచినీటి తాబేలుల జాతి. ఇది భారతదేశంలో ఎక్కువగా కనిపించే మంచినీటి తాబేల్లలో ఒకటి. అదేవిధంగా ఇది పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్ మరియు బంగ్లాదేశ్‌లలో కూడా కనిపిస్తుందని, చెరువులు, వాగులు, మడుగులు, సరస్సులు మరియు సాధారణ నదులను ఇది నివాసంగా ఎంచుకుంటుందని, ఇది మితమైన స్థాయిలో ఉప్పునీటినీ తట్టుకోగలదని మరియు నది ముఖతలాలలో కూడా కనిపిస్తుంది అని తెలియచేసారు.
ఆ వెంటనే ఆ టర్టిల్ ను ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు ఇందారం నాగేశ్వర్ రావు కు సమాచారమిచ్చి, దానిని ఒక కార్టన్ డబ్బాలో భద్రపరచుకొని సొంతవాహనంలో హన్మకొండ హంటర్ రోడ్డులో గల కాకతీయ జూ పార్కుకు తరలించి జూపార్క్ బీట్ ఆఫిసర్ శారద గారికి విషయాన్నీ మొత్తం వివరించగ అప్పచెప్పరు. రెస్క్యూ చేసిన ఇ.రాజును, పర్యావరణవేత్త రవిబాబును అభినందించిన బీట్ ఆఫీసర్ శారద ఆ తాబేలును పరిశీలించి, ఆరోగ్యంగా ఉన్నదని గుర్తించి జూపార్కులోని మంచినీటి కొలనులో వదిలిపెట్టినారని తెలియ చేశారు.

## స్వచ్ఛత హీ సేవ.. పారిశుధ్య పనులలో పాల్గొన్న.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : సెప్టెంబర్ 18**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పారిశుధ్య పనులలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేను పరిసరాలను పరిశుభ్రం ఉంచేలా అనే దృఢ సంకల్పంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నేను స్వచ్ఛత వైపు నేను చేసే ప్రతి అడుగు.. భారతదేశాన్ని స్వచ్ఛంగా ఉండడానికి ఉపయోగపడుతానని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన పార్కులో గడ్డి తొలగించి, శుభ్రపరచినారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ,సదానందం , ఈ ఈ శ్రీకాంత్,టీపీఓ శ్రీధర్, టీపీబివో దీపికా, సిఅ, వాణి, భాస్కర్, శ్రీనివాస్, కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమం లో మానసిక వైద్యులచే ప్రత్యేక క్యాంపు అవగాహన సదస్సు



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట సెప్టెంబర్ 18**
ఇల్లంద కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ మానసిక వైద్యులు డాక్టర్ వర్షి తో మానసిక సమస్యలు బాధపడుతున్న వారికి మండల స్థాయిలో వైద్యం అందించడం జరిగింది... అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థుల కు పరీక్షా సమయంలో ఎదుర్కొంటున్నటువంటి ఒత్తిడిని ఉద్రేకతను ఎలా ఎదురు కోవాలని వంటి అంశాలపై పిల్లలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు... అదేవిధంగా పాఠ్యాంశాలపై ఎలా అవగాహన చేసుకునే అంశాలపై వివరించారు.. శారీరక బలంతో పాటు మానసిక బలం కూడా పూర్తిస్థాయిలో ఉండాలనిచెప్పారు. టీవీ మొబైల్ లాంటి వస్తువును తక్కువగా వాడాలి. వీటిని ఎక్కువగా వాడడం వల్ల జ్ఞాపకశక్తి పిల్లల్లో మానసిక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది అని అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంల పీహెచ్సీ వైద్యులు డాక్టర్ తులసీదాస్. సి హెచ్ ఓ శ్యామల రోజా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# త్వరలో సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు

- ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి, ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి పదోన్నతులకు ఖాళీలతో నిమిత్తం లేకుండా ఈ ఒక్కసారి ప్రమోషన్లు
- సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశంపై ఉత్తర్వులు జారీ

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సికి, ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బికి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు.ఇటీవల జరిగిన 38వ సీఎండీ



స్థాయి, 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సికి ఖాళీలను బట్టి ప్రమోషన్లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష, అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు.

ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది.ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.





**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 75వ పుట్టినరోజు సందర్భంగా సేవ పక్షం లో భాగంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రం లోని మున్సిపల్ ఆఫీస్ మరియు ప్రభుత్వ కళాశాల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ గారు రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్గ గౌడ్ కౌన్సిలర్స్ గోడా రాజేందర్ , యాదగిరి రమేష్ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు కవితా రెడ్డి మండల అధ్యక్షుడు నీలి నాగేష్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





**కరపత్రం ప్రతినిధి మెదక్ నర్సాపూర్**

స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ జిల్లాపాపన్నపేట మండల కేంద్రంలోని పిహెచ్సి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు.మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు.మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీలు కాంగ్రెస్ను చేస్తున్నారు కాంగ్రెస్ చిన్న నాయకులు నరేందర్ రెడ్డి.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**

యూరియా విషయంలో కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షాలు బద్నాం చేసే పనిలో పడ్డాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి అన్నారు మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో కంటే వెల్దుర్తి మండలానికి 5000 బస్తాల యూరియా అదనంగా సరఫరా అయిందని తెలిపారు. కొందరు రైతులు ముందస్తుగా మందు బస్తాలను నిలువ చేసుకుంటున్నారని, అవసరం మేరకే యూరియా తీసుకోవాలని రైతులకు సూచించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సైతం యూరియా కొరత విషయం అందరికీ తెలుసని, అది పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. యాసంగి సీజన్ కి కూడా ఎలాంటి కొరత రాదని, కొందరు కావాలని కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్ మ్యాన్ కార్యదర్శి తలారి మల్లేష్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, జీతయ్య గారి కృష్ణ, శ్రీనివాస్ ,జంగిర్ రాములు, నాయకులు పాల్గొన్నారు

# జన్మదినం సందర్భంగా రాజన్నను దర్శించుకున్న ఆది

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆశీర్వచనం అందించిన అర్చకులు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా గురువారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంలో ఆయనకు పూల మాల వేసి అర్చకులు స్వస్తి వచనంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పలికి చేరుకున్న ఆది శ్రీనివాస్ ముందుగా బాల రాజేశ్వరుడు, కాల భైరవుడు, పరివార దేవతల దర్శనం చేసుకుని, అనంతరం మహా





మండపంలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రాజరాజేశ్వర స్వామి వద్ద బిల్వ పూజ, అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అద్దాల మండపంలో ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు అర్చక సిబ్బంది వారికి వేదోక్త ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి ప్రభుత్వ విప్ కు శేషవస్త్రం కప్పి, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

కరీంనగర్ జ్యోతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ ముందు బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్క్ లో ఉన్న చెత్తను ,కర్రలను, రోడ్డును శుభ్రం చేశారు .జాడి బాల్రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదటిసారిగా ప్రధాని పదవి చేపట్టిన తర్వాత గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2 వ తేదీన గుజరాత్ లో నది వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి, దేశమంతా విస్తరింపజేసి రోడ్ల పైన చెత్త , పట్టణాల్లో గ్రామాల్లో ట్రాక్టర్స్, కుండీలను బండ్లను ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తరలించి శుభ్రంగా ఉండే విధంగా చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దని అన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా మహిళలు బహిర్భూమికి బయటకు వెళ్లకుండా బాత్రూం నిర్మాణానికి నిధులు కేటాయించి 100% మరుగుదొడ్లను నిర్మాణం చేసిన ఘనత నరేంద్ర మోడీ దని అన్నారు. మోడీ భారత ప్రజల సేవ కోసం నిరంతరం కష్టపడుతు, కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోడీఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ పక్షం కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వంగల రవి, తిరుమల్ రెడ్డి, రాగి సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇంచార్జిలు ఎన్నం ప్రకాష్, శానకొండ వాసు, బూత్ అధ్యక్షులు బండ రాకేష్, మాధవరెడ్డి, కేశవరెడ్డి,రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి వెదురు వస్తువులను వాడాలి
- రాష్ట్ర మేదరి సంఘ ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి, ప్రతి ఒక్కరూ వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించి, వెదురు వస్తువులను వాడి ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేయాలని రాష్ట్ర మేదరి సంఘం ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో రాజన్న సిరిసిల్ల జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ వెదురు దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వాడి అనారోగ్యం పాలు కాకుండా, వెదురు వస్తువులను




వాడి ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కోన బాల శేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టి, చేతివృత్తిదారులు తయారుచేసిన వస్తువులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మేదరులను ప్రోత్సహించాలని, చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని, వెదురుతో తయారుచేసిన వస్తువులను ప్రదర్శించి, ప్లాస్టిక్ వాడడం వల్ల మనిషికి, పర్యావరణానికి జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లం రాంసాగర్, ప్రచార కార్యదర్శి వేముల అంజయ్య, రేషం శ్రీనివాస్, అలిపి రెడ్డి బాలకృష్ణ, రేషం రామస్వామి, ఇందూరి ఎల్లయ్య, పోతు దేవయ్య, పోతు బాలయ్య, జొర్రీగ గంగయ్య, జొర్రీగ దేవరాజు, రాములు, లక్ష్మీరాజం, కనికరపు తిరుపతి తదితరులు